TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 356 | శనివారం 2-08-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.

## ఫార్మా రైతులకు రేవంత్ నమ్మకద్రోహం

**వారి భూములు తిరిగి ఇచ్చేవరకు పోరాడతాం: కేటీఆర్**

**హైదరాబాద్, ఆగస్టు 1:** అనుముల అన్నదమ్ముల కోసమే ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తూ.. ఫార్మాసిటీ భూములను రైతులకు ఇవ్వకుండా రేవంత్‌రెడ్డి నమ్మకద్రోహానికి పాల్పడుతున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అడుగడుగునా అన్నదాతలు నిరసన వ్యక్తంచేస్తున్నా ముఖ్యమంత్రికి బుద్ధి రావడంలేదన్నారు. అధికారంలోకి వస్తే ఫార్మాసిటీని రద్దుచేసి భూములను తిరిగి ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇతర అవసరాలకు వాటిని మళ్లించడం దుర్మార్గమన్నారు. ఓవైపు ఫార్మాసిటీని రద్దుచేస్తున్నట్టు ప్రకటించి, మరోవైపు కొనసాగిస్తామని హైకోర్టులో అఫిడవిట్ దాఖలుచేసిన రేవంత్.. ప్రజలను, న్యాయస్థానాలను సైతం మోసం చేసిందన్నారు. ఫ్యూచర్‌సిటీకి అక్రమంగా భూములు కేటాయిస్తే చూస్తూ ఊరుకోమని, భూములు తిరిగి ఇచ్చేవరకు రైతుల పక్షాన బీఆర్‌ఎస్ పోరాడుతుందని కేటీఆర్ వెల్లడించారు.

## బనకచర్లను అడ్డుకొని తీరతాం

**లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం స్పందించరా?: హరీశ్ రావు**

**హైదరాబాద్, ఆగస్టు 1:** "నిబంధనలకు విరుద్ధంగా.. తెలంగాణకు అన్యాయం జరిగేలా.. మీరు బనకచర్ల ప్రాజెక్టును కట్టితీరతామంటే.. మేం అడ్డుకొని తీరతాం" అని మాజీమంత్రి హరీశ్ రావు ఏపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర బలం, రేవంత్‌రెడ్డి అండ చూసుకొని.. కేంద్రం అనుమతులు సాధిస్తాం.. బనకచర్ల కట్టితీరతామని.. ఏపీ మంత్రి నారా లోకేశ్ తెగింపు మాటలు మాట్లాడుతున్నారన్నారు. ఏపీలో అధికారం, కేంద్రం మద్దతు ఉందని ఏదిపడితే అది మాట్లాడటం తగదని పేర్కొన్నారు. లోకేశ్ వ్యాఖ్యలపై తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదని, సీఎం, మంత్రులు ఎవరూ ఖండించకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించడంతోపాటు ఢిల్లీ మెప్పుకోసం ప్రయత్నిస్తున్న రేవంత్‌కు రాష్ట్ర ప్రయోజనాలు పట్టడంలేదని విమర్శించారు. తెలంగాణ ప్రయోజనాలే తమకు ముఖ్యమని, బనకచర్లను ఆపేవరకు పోరాడతామని, అవసరమైతే.. బీఆర్‌ఎస్ సుప్రీం కోర్టుకు వెళ్తుందని చెప్పారు.

# కర్త కర్మ క్రియ కేసీఆరే

## బ్యారేజీల నిర్మాణ నిర్ణయం, వైఫల్యానికి కారణం ఆయనే

- పరీక్షలు జరపకుండా నిర్మాణం 'బ్లండర్ మిస్టేక్'
- కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం లేదు
- ముందే నిర్ణయాలు తీసుకొని సీడబ్ల్యూసీ నివేదికను సాకుగా చూపించారు
- హరీశ్‌రావు అడ్డగోలుగా ఆదేశాలు ఇచ్చారు
- నిర్మాణ నాణ్యతను ఆయన ఆదేశాలు ప్రభావితం చేశాయి
- కాళేశ్వరంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుందని తెలిసినా ఆర్థిక మంత్రిగా ఈటల మౌనం వహించారు
- స్మితా సబర్వాల్, ఎస్‌కే జోషి, మాజీ ఈఎన్‌సీలంతా బాధ్యులే!
- జస్టిస్ పీసీ ఘోష్ సంచలన నివేదిక.. సీఎంకు అందజేత



**హైదరాబాద్, ఆగస్టు 1:** కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, వైఫల్యాల్లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర కీలకమని జస్టిస్ పినాకిచంద్ర ఘోష్ కమిషన్ తేల్చింది. ఈ విషయంలో ఆయన పాత్ర విస్మరించలేనిదని తెలిపింది. ఆయనతోపాటు ఆనాటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అంతేకాకుండా.. అప్పటి సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఈఎన్‌సీలుగా పనిచేసినవారు, మరికొందరు అధికారులను కూడా వైఫల్యాలకు బాధ్యులుగా పేర్కొంది. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదమే తీసుకోలేదని తెలిపింది. బ్యారేజీలపై ముందుగానే నిర్ణయం తీసుకొని.. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదన్న సీడబ్ల్యూసీ నివేదికను కేవలం సాకుగా చూపించారని వెల్లడించింది. పైగా బ్యారేజీల నిర్మాణానికి ముందు భూ భౌతిక పరీక్షలను శాస్త్రీయ ప్రమాణాలతో జరపలేదని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరిపిన కమిషన్ గురువారం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా.. దానిని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించేందుకు మంత్రివర్గం ఆమోదం తీసుకోలేదని, మంత్రివర్గ ఉపసంఘం వేసినా.. దీనికి, ఆ బ్యారేజీలకు సంబంధ మే లేదని పీసీ ఘోష్ కమిషన్ తేల్చింది. మంత్రివర్గ ఆమోదంతోనే బ్యారేజీలు నిర్మించినట్లు కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు టి.హరీశ్‌రావు, ఈటల రాజేందర్ చెప్పగా.. అవన్నీ అవాస్తవాలేనని కమిషన్ నివేదికతో తేలింది. ఇక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల పథకంలో తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ కట్టకుండా.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో బ్యారేజీలు కట్టాలన్న నిర్ణయానికి కర్మ, కర్త, క్రియ కేసీఆరేనని కమిషన్ వెల్లడించింది. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యతపై కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) నివేదికను ఒక సాకుగా మాత్రమే వాడుకున్నారని కమిషన్ తెలిపింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో బ్యారేజీలు కట్టాలనే నిర్ణయం ముందే తీసుకొని నీటి లభ్యత లేదని సాకుగా మాత్రమే చూపించారని తప్పుపట్టింది. ఏ బ్యారేజీలు/డ్యామ్‌లు కట్టాలన్నా విధిగా ఇన్వెస్టిగేషన్‌లు జరగాలని, జియో టెక్నికల్/జియో ఫిజికల్ పరీక్షలు చేయాలని పేర్కొంది. కానీ.. కాళేశ్వరం బ్యారేజీల విషయంలో ఈ పరీక్షలను శాస్త్రీయ ప్రమాణాలతో చేయలేదని, కొన్నిచోట్ల పూర్తిస్థాయిలో కూడా జరపలేదని తెలిపింది. ఇలాంటి లోపాలతో బ్యారేజీలు నిర్మించడం 'బ్లండర్ మిస్టేక్' అని కమిషన్ వ్యాఖ్యానించింది. బ్యారేజీల నిర్మాణ క్రమంలో అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు నిబంధనలేవీ పాటించకుండా అడ్డగోలుగా మౌఖిక ఆదేశాలు జారీ చేశారని కమిషన్ పేర్కొంది. ఆ ఆదేశాల అమలు కూడా బ్యారేజీల నిర్మాణాన్ని ప్రభావితం చేసిందని తెలిపింది. మరోవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం బాగా లేకపోయినా.. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మాణంపై నిర్ణయం తీసుకోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుదేలు చేస్తుందని తెలిసినా.. నాటి ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ (2014 జూన్ 2 నుంచి 2018 దాకా) మౌనం వహించారని కమిషన్ తప్పుబట్టింది. ఇది నేరపూరిత నిర్లక్ష్యమే అవుతుందని వ్యాఖ్యానించింది. ఇక ప్రతి నిర్ణయంలోనూ, కాళేశ్వరంతో ముడిపడిన ప్రతి సమావేశంలోనూ ఆనాటి సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్ పాత్ర ఉందని తెలిపింది. బ్యారేజీల నిర్మాణ నిర్ణయంలో అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శిగా/ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన శైలేంద్రకుమార్ జోషి (ఎస్‌కే జోషి) కూడా బాధ్యుడేనని పేర్కొంది. "బ్యారేజీల నిర్మాణం 2016లో చేపట్టగా.. 2019 మే నెలలో ప్రారంభించారు. అదే సంవత్సరం బ్యారేజీల్లో నీటిని నిల్వ చేశారు. ఆ ఏడాది నవంబరులో బ్యారేజీల గేట్లు మూయగానే వాటి దిగువ భాగంలో అప్రాన్లు దెబ్బతిని.. సిమెంట్ కాంక్రీట్ బ్లాకులు కొట్టుకుపోయాయి. వరద ప్రవాహ ఉధృతిని సరిగా అంచనా వేయలేదు. ఇక బ్యారేజీల నుంచి దిగువకు వచ్చే నీటి శక్తిని నిర్వీర్యం చేసే విధంగా బ్యారేజీల దిగువ భాగంలో వ్యవస్థలను డిజైన్ చేయలేదు. దెబ్బతిన్న రక్షణ వ్యవస్థలను సరిచేయడానికి తగిన డిజైన్లు ఇవ్వాలని నిర్మాణ సంస్థ లేఖ రాసినా.. నాలుగేళ్లపాటు (2019 నవంబరు నుంచి 2023 అక్టోబరు 21న మేడిగడ్డ కుంగేదాకా) ఎటువంటి డిజైన్లు ఇవ్వకపోవడం నేరపూరిత నిర్లక్ష్యమే. మెయింటెనెన్స్ పనులు కూడా చేయలేదు. బ్యారేజీలు పూర్తికాకుండానే పూర్తయినట్లు కంప్లీషన్ సర్టిఫికెట్లు జారీ చేశారు. బ్యారేజీల వైఫల్యానికి నాటి ఈఎన్‌సీలు సి.మురళీధర్, నల్లా వెంకటేశ్వర్లు, బి.హరిరామ్, రామగుండం సీఈ సుధాకర్‌రెడ్డి, పలువురు అధికారులు కారకులు"అని కమిషన్ వివరించినట్లు తెలిసింది.

## జనవరి నుంచి 4 వేల మెగావాట్లు

- యాదాద్రి ప్లాంటులోని యూనిట్లన్నీ డిసెంబరులోగా పూర్తి
- బీఆర్‌ఎస్ తప్పిదాల వల్లే ఆలస్యం: భట్టి
- రైల్వే శాఖతో ముందుగానే సమన్వయం చేసుకోండి: ఉత్తమ్
- సమీప ప్రాంతాల అభివృద్ధి: కోమటిరెడ్డి

**నల్లగొండ, ఆగస్టు 1**

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో అన్ని యూనిట్లను డిసెంబరు నాటికి పూర్తి చేస్తామని, జనవరి నుంచి 4 వేల మెగావాట్ల (పూర్తి స్థాయిలో) విద్యుదుత్పత్తి చేపడతామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మం డలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్(వైటీపీఎస)లో శుక్రవారం 800 మెగావాట్ల సామ ర్థ్యం కలిగిన యూనిట్-1ను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి ఆయన జాతికి అంకితం చేశారు. పవర్‌ప్లాంటు ఆవరణలో 65ఎకరాల విస్తీర్ణంలో రూ.970 కోట్లతో నిర్మిస్తోన్న ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిపకు శంకుస్థాపన చేశారు. అనంతరం జెన్‌కో అధికారులతో డిప్యూటీ సీఎం, మంత్రు లు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ తప్పిదాల వల్లనే యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటు నిర్మాణం జాప్యమైందన్నారు. పర్యావరణ, అటవీ శాఖల అనుమతులు తీసుకోకుండా ప్లాంటు నిర్మాణం ప్రారంభించడం.. గత ప్రభుత్వ నిర్లక్ష్యమేనని మండిపడ్డారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాల్సిందే

- బీజేపీ అడ్డుకొంటోందనడం అబద్ధం: కృష్ణయ్య



**హైదరాబాద్/కవాడిగూడ, ఆగస్టు 1:** కామారెడ్డి డిక్లరేషన్‌కు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని బీజేపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు శనివారం ధర్నాచౌక్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కృష్ణయ్య మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు 42% రిజర్వేషన్‌ను కేంద్రం అడ్డుకుంటోందంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు బీసీ కాదంటూ కాంగ్రెస్ చేసిన విమర్శలపై కృష్ణయ్య మండిపడ్డారు. "యూనివర్సిటీలో ఆయన చేసిన పోరాటాల గురించి వాళ్లకేం తెలుసు. నేను స్వయంగా చూశాను. ఆయన టైగర్. రాంచందర్‌రావు మాటలు, చూపులే చల్లగ ఉంటాయి. పనులు మాత్రం ఖతర్నాక్" అని కృష్ణయ్య అన్నారు. ఇదిలా ఉండగా, ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో 'ఫీజుల పోరు' పేరుతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రూ.6వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ట్రస్ట్ బ్యాంకు ద్వారా ఫీజులు చెల్లిస్తామంటూ కొత్తనాట కానికి తెరలేపారని కృష్ణయ్య మండిపడ్డారు.

## ఆర్మీ దక్షిణ భారత్ ఏరియా జేవోసీగా శ్రీహరి

**అల్వాల్, ఆగస్టు 1:** భారత సైన్యంలోని దక్షిణ భారత్ ఏరియా జనరల్ ఆఫీసర్(కమాండింగ్)గా లెఫ్టినెంట్ జనరల్ వీ.శ్రీహరి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు పుదుచ్చేరి, లక్షద్వీప్ కేంద్రపాలితప్రాంతాలు ఈ దక్షిణ భారత్ ఏరియా కిందకు వస్తాయి. ఈ ప్రాంతాల్లోని సైన్యానికి శ్రీహరి కమాండింగ్ లెఫ్టినెంట్ జనరల్‌గా వ్యవహరిస్తారని రక్షణశాఖ తన ప్రకటనలో వెల్లడించింది.

# బనకచర్ల పాపం కేసీఆర్, హరీశ్‌దే!

- బీఆర్‌ఎస్ సర్కారు ఏపీ పాలకులకు తలొగ్గింది.. తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టింది
- కేంద్రానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు ఆపాం
- ప్రజల కష్టాలు తెలుసుకునేందుకే యాత్ర
- దేవుడి పేరుతో బీజేపీ చిచ్చు: మహేశ్‌గౌడ్
- వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో టీపీసీసీ జనహిత పాదయాత్ర

**వికారాబాద్, ఆగస్టు 1** బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రయోజనాలను గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏపీకి తాకట్టు పెట్టిందని టీపీసీసీ చీఫ్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. అప్పటి సీఎం కేసీఆర్, సాగునీటి మంత్రి హరీశ్‌రావు ఏపీ పాలకులకు తలొగ్గి చేసిన తప్పిదాలను సరిదిద్దేందుకు.. తెలంగాణ వాటా వెనక్కి తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేంద్రానికి ఫిర్యాదు చేసి బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకున్నామని తెలిపారు. టీపీసీసీ ఆ?ధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్ర రెండో రోజు శు క్రవారం ఉదయం పరిగి పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా ఎస్ గార్డెన్స్‌లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం సంగారెడ్డి జిల్లా సంగుపేట నుంచి జోగిపేట వరకు పాదయాత్ర నిర్వహించారు. జోగిపేటలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మీడియాతో మాట్లాడారు.

**ప్రజలతో మమేకం అయ్యేందుకే: మహేశ్‌గౌడ్**

పాదయాత్ర అనేది కాంగ్రెస్ సంస్కృతిలో ఓ భాగమని, ప్రజలతో మమేకమై కష్టసుఖాలు తెలుసుకునేందుకే టీపీసీసీ పాదయాత్రకు శ్రీకారం చుట్టిందని మహేశ్‌గౌడ్ తెలిపారు. రాబోయే రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి కూడా పాదయాత్రలో పాల్గొంటారని చెప్పారు. 42శాతం బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలుచేసి తీరుతామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల గురించి కేసీఆర్ కూతురు, అల్లుడికి ఏం సంబంధమని మహేశ్‌గౌడ్ ప్రశ్నించారు. అసలు కవిత ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా తెలుసా



అని ప్రశ్నించారు. కేసీఆర్ మంచోడని ఏపీ మంత్రి లోకేశ్ కితాబునిస్తున్నారని, బనకచర్ల విషయంలో కేసీఆర్ ఏపీకి లాభం చేయడమే దీనికి కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ అంటేనే త్యాగాల పార్టీ అని.. సోనియా, రాహుల్ ప్రధాని అయ్యే అవకాశమున్నా త్యాగం చేశారని మహేశ్‌గౌడ్ చెప్పారు. "మోదీ ఏం చదువుకున్నారు? ఏం సర్టిఫికెట్ ఉందో ఎవరికీ తెలియదు. అలాంటి వ్యక్తి కుల, మతాల పేరిట ప్రజల చిచ్చుపెట్టి పాలిస్తున్నారు. దేవుడు దేవుడే.. రాజకీయం రాజకీయమే. కానీ బీజేపీకి ఓట్ల కోసం శ్రీరాముడు కావాల్సి వస్తోంది. బీజేపీని ఏమైనా శ్రీరాముడు స్థాపించాడా? శ్రీరాముడికి బీజేపీకి ఏం సంబంధం? ఇలాంటి రాజకీయాలు చేస్తున్న బీజేపీతో వచ్చే తరాలకు కూడా శాపమే.." అని మహేశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఇక బీసీలకు సామాజికన్యాయం కల్పించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి పరితపించడం అభినందనీయమని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. రాహుల్‌గాం?ధీ ఏ రాష్ట్రానికి వెళ్లినా తెలంగాణ మోడల్ గురించే చెబుతుంటారన్నారు.

## కష్టాల నుంచి వచ్చిన వాళ్లం.. బాధలను అర్థం చేసుకుంటాం

- హైకోర్టు నూతన న్యాయమూర్తుల భరోసా
- నిల్చున్న సీనియర్లకు కుర్చీలు ఇవ్వాలి
- జూనియర్ న్యాయవాదులకు సూచన




**హైదరాబాద్, ఆగస్టు 1:** కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ -ఏఐ) ఎంత గొప్పగా అభివృద్ధి చెందినా అది భావోద్వేగాలను అర్థంచేసుకోలేదని, కానీ తాము కష్టాలను, బాధలను అర్థంచేసుకుంటామని హైకోర్టు నూతన జడ్జీలు చెప్పారు. ధర్మంవైపు నిలబడడానికి కృషి చేస్తామని తెలిపారు. నూతన అదనపు న్యాయమూర్తులుగా బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ మొహియుద్దీన్, జస్టిస్ చలపతిరావు, జస్టిస్ రామకృష్ణారెడ్డి, జస్టిస్ గాడి ప్రవీణ్‌కుమార్‌లను సంప్రదాయం ప్రకారం హైకోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఎప్పుడూ బార్ అసోసియేషన్‌లో భాగంగానే భావిస్తామని, ఇంత ఉన్నతులుగా తీర్చిదిద్దిన అడ్వకేట్స్ అసోసియేషన్‌ను ఎప్పుడూ మర్చిపోమని పేర్కొన్నారు. నూతనంగా వస్తున్న న్యాయవాదులు ఏఐ టెక్నాలజీని, నూతన సాఫ్ట్‌వేర్, ఇంటర్నెట్‌లో కొత్త పరికరాలను అందిపుచ్చుకుంటున్నారని, అయితే ఏఐ ఎప్పుడూ భావోద్వేగాలను అర్థంచేసుకోలేదని తెలిపారు. ఇప్పటివరకు న్యాయవాదులుగా ఉన్న తమకు అన్ని కష్టాలు, నష్టాలు, బాధలు తెలుసని, భావోద్వేగాలను తాము అర్థంచేసుకోగలమని పేర్కొన్నారు. చట్టబద్ధమైన, న్యాయబద్ధమై, ధర్మబద్ధమైన వాదనవైపు నిలబడటానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. సీనియర్ న్యాయవాదులు నిల్చొని ఉండగా వారికి కుర్చీ ఇవ్వకుండా అలాగే కూర్చోవడం తగదని జూనియర్ న్యాయవాదులకు సూచించారు. న్యాయవాదులు చూపిస్తున్న ప్రేమ అభిమానాలు చూస్తుంటే తాము ఎంపిక కాలేదు.. ఎన్నికయ్యామనే భావన కలుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్, సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో కేంద్ర క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ!

- పలువురు మంత్రులకు ఉద్వాసన?.. కూర్పుపై ఆరెస్సెస్ ప్రభావం
- ఆగస్టు 15 తర్వాత బీజేపీ అధ్యక్షుడి ఎంపిక
- దక్షిణాది నుంచి బీసీకి ఉపరాష్ట్రపతి పదవి లభించే అవకాశం?
- మంత్రివర్గం నుంచి విముక్తి కల్పించండి: బండి సంజయ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ముగిశాక (ఆగస్టు 20 తర్వాత).. ఏ రోజైనా కేంద్ర మంత్రివర్గాన్ని పెద్ద ఎత్తున పునర్వ్యవస్థీకరించే అవకాశం ఉందని విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. ఈ పునర్వ్యవస్థీకరణలో పలువురు మంత్రులకు ఉద్వాసన పలుకుతారని.. ముఖ్యంగా కొంతమంది మాజీ బ్యూరోక్రాట్లను పక్కన పెడతారని భావిస్తున్నారు. వారి స్థానంలో.. పార్టీలో చిరకాలం పనిచేసిన, సంఘ్‌కు సన్నిహితులైన వారికి స్థానం లభిస్తుందని, మంత్రివర్గ కూర్పుపై సంఘ్ ప్రభావం ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. విదేశాంగమంత్రి జైశంకర్‌తో పాటు హర్దీప్ పురి, అర్జున్ రాం మేఘ్వాల్, అశ్వినీ వైష్ణవ్.. బ్యూరోక్రసీ నుంచి వచ్చి మోదీ ప్రభుత్వంలో మంత్రులుగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. వీరిలో ఎవరిని తప్పిస్తారన్న విషయం చర్చనీయాంశంగా మారింది. వీరు కాక అనేకమందిని పనితీరు ఆధారంగా తప్పించే అవకాశాలున్నాయని తెలుస్తోంది. వారిలో కొందరికి జాతీయ స్థాయిలో, రాష్ట్రాల్లో పార్టీ బాధ్యతలను అప్పగించాలని యోచిస్తున్నారు. కాగా.. ఉపరాష్ట్రపతి పదవికి నామినేషన్లు దాఖలు చేసేందుకు తుది గడువు ఆగస్టు 21 కావడం వల్ల.. బీజేపీ తరఫున నామినేషన్ దాఖలు చేసేది ఎవరనే అంశంపై మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరిగేలోపే స్పష్టతరానుంది. ఆ పదవికి.. రాజ్‌నాథ్ సింగ్, జగత్ ప్రకాశ్ నడ్డా వంటివారి పేర్లు వినిపించడంతోపాటు దక్షిణాది నుంచి బీసీని నియమించాలనే ప్రతిపాదనపైనా మంతనాలు జరుగుతున్నాయి. ఇక ఆగస్టు 15 తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ కూడా ప్రారంభమవుతుందని, ఈ విషయంపై పార్టీ అగ్రనేతలకు మధ్య అవగాహన దాదాపు కుదిరినట్లేనని పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి శివరాజ్ సింగ్ చౌహాన్, ధర్మేంద్రప్రధాన్, మనోహర్ లాల్ ఖట్టర్, ప్రహ్లాద్ జోషి తదితరుల పేర్లు చర్చకు వస్తున్నాయి.

**నాకొద్దీ మంత్రి పదవి..**

కేంద్ర మంత్రివర్గం నుంచి తనకు విముక్తి కల్పించాల్సిందిగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్.. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాను కోరినట్లు తెలిసింది. ఈ బాధ్యతల కారణంగా తాను పార్టీలో క్రియాశీలంగా వ్యవహరించలేకపోతున్నానని.. తెలంగాణలో పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేయాలనుకుంటున్నానని వారికి ఆయన చెప్పినట్లు సమాచారం. సంఘ్ పెద్దల వద్ద కూడా బండి సంజయ్ తన మనోగతాన్ని వెల్లడించి వారి ఆమోదాన్ని పొందినట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి.

# ఆర్టీఐ చట్టాన్ని పకడ్బందిగా అమలు చేయాలి: ఖమ్మం కలెక్టర్




**ఖమ్మం తొవ్వ ఆగస్ట్ 1:**
ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన ఓ ప్రత్యేక సమావేశంలో జిల్లా కలెక్టర్ అధికారులకు కీలక సూచనలు చేశారు. ఆర్టీఐ చట్టాన్ని పకడ్బందిగా అమలు చేయాలని, ప్రజలకు సమాచారాన్ని అందించడంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజలకు సమాచార హక్కు (Right to Information Act - RTI) అనేది రాజ్యాంగబద్ధమైన హక్కు. ఈ చట్టం ద్వారా ప్రజలు ప్రభుత్వ వ్యవహారాలపై పూర్తి అవగాహన పొందవచ్చు. అయితే, కొంతమంది అధికారులు ఈ చట్టాన్ని తక్కువగా భావిస్తూ అప్రమత్తంగా వ్యవహరించడంలేదు. ఇది సహించదగినది కాదు," అని వ్యాఖ్యానించారు .సమావేశంలో జిల్లా స్థాయి అధికారులకు మార్గదర్శకాలు అందజేశారు. ముఖ్యంగా సమాచారాన్ని ఇవ్వడంలో ఆలస్యం జరిగితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సీపీఓలు, రెవెన్యూ అధికారులు, స్థానిక సంస్థల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలనిభూ సమస్యల విషయంలో సమాచారం ఇవ్వడంలో పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు.అలాగే, సాధారణ ప్రజలకు కూడా ఆర్టీఐ చట్టం గురించి అవగాహన కల్పించేందుకు గ్రామ స్థాయిలో కార్యాగారాలు, అవగాహన ర్యాలీలు, వాల్ పోస్టర్లు, సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు.ఖమ్మం కలెక్టర్ చివరిగా మాట్లాడుతూ, "ఆర్టీఐ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయడమే ప్రజలకు న్యాయం చేయడానికి మార్గం. ఇది కేవలం కాగిత?? చట్టంగా కాకుండా, ప్రజల జీవితం లో మార్పులు తీసుకొచ్చే శక్తిగా ఉండాలి," అని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేను పక్కా లోకల్, డోర్నకల్ నా అడ్డ, రాథోడ్ గడ్డ ఎమ్మెల్యే అంటే నాకు గౌరవం ఉంది

**తగ్గించుకోమాకండి, - నవంబర్లో ఉప ఎన్నికలు, బి ఆర్ ఎస్ దే హవా**

**20 మాసాల్లో మీరు చేసిన అభివృద్ధి ఏమిటి - మాజీ మంత్రి సత్యవతి రాథోడ్**

**తౌవ్వా న్యూస్ ప్రతినిధి కురవి (సీరోలు) ఆగస్టు 1,**
డోర్నకల్ నియోజకవర్గం అంటేనే సత్యవతి రాథోడ్ అడ్డ నేను పక్కా లోకల్ ఇక్కడే పుట్టే ఇక్కడే పెరిగా ఇక్కడే చదువుకున్న ఇక్కడే పెళ్లి, ఇక్కడ నుంచి ఎమ్మెల్యే, మంత్రి అయ్యాను, అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం సీరోలు మండలంలోని మన్నెగూడ గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేను కురవి మండలంలోని గుంద్రాతి మడుగు పెద్ద తండా లో పుట్టాను, మండల కేంద్రంలోని చదువుకున్నాను ఇక్కడ నుంచే ఎమ్మెల్యే అయ్యాను ఆ తర్వాత ఎమ్మెల్సీ అయ్యాను మంత్రి అయ్యాను డోర్నకల్ నియోజకవర్గం నా అడ్డ ఇది నా గడ్డ అని ఆమె అన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అన్నరత పిటిషన్ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు అని అన్నారు. మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం వెలువడటం తోటి ఉప ఎన్నికలు వస్తాయని ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం మోగిస్తుందని అన్నారు. 20 మాసాల కాలంలో డోర్నకల్ నియోజకవర్గంలో నువ్వు చేసిన అభివృద్ధి ఏంటని ఎమ్మెల్యేను ప్రశ్నించారు? గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తండాలను గ్రామ పచాయతీలుగా చేసుకొని ఆరు శాతం ఉన్న రిజర్వేషన్ ను పది శాతం చేశామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని విమర్శించినంతమాత్రాన మీకు ప్రమోషన్ రాదు అని అన్నారు. లంబాడీలకు



మంత్రి పదవి ఇవ్వలేదు ఎందుకు ఇవ్వలేదు అని మీరు మీ పార్టీని ప్రశ్నించే దమ్మున్నదా అని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే అంటే మీపై నాకు గౌరవం ఉంది ఆ గౌరవాన్ని మీరు తగ్గించుకొని మాట్లాడవద్దు అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కొండపల్లి సీతారాం రెడ్డి. మన్యు ప్యాట్నీ. మాజీ సర్పంచ్ బోడ శ్రీను నాయక్. తాళ్లూరి శ్రీను. వీరస్వామి. ముత్తయ్య. రుద్ర శ్రీను. ఆకులూరి వెంకన్న. కొత్త వీరబాబు. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బానోత్ జేత్రామ్‌కు విప్లవ జోహార్లు

**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**



**బయ్యారం,తోవ్వ,ఆగస్టు 1.**
సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చౌక్లా తండ పార్టీ శాఖ సభ్యుడు కామ్రేడ్ బానోత్ జేత్రామ్ గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ అనారోగ్యానికి గురై గురువారం రాత్రి హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో మృతి చెందాడు.కామ్రేడ్ జేత్రామ్ మృతి పట్ల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం మండల కమిటీ విచారాన్ని వ్యక్తం చేస్తూ శుక్రవారం కామ్రేడ్ బానోతు జేత్రామ్ మృతదేహంపై పార్టీ అరుణపతాకాన్ని కప్పి విప్లవ జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ జేత్రామ్ తండ్రి చంద్య కామ్రేడ్ దొరన్న నాయకత్వంలో తొలితరం కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా కొనసాగుతూ తన తుది శ్వాస వరకు కూడా పార్టీలోనే కొనసాగాడని చంద్యా మరణాంతరం వారసత్వంగా తన చిన్న కుమారుడైన వెంకట్రాం పార్టీ సభ్యునిగా చేరి తన తుది శ్వాస వరకు పార్టీ సభ్యునిగా శాఖ కార్యదర్శిగా అనేక ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించాడు.తమ్ముడి వారసత్వంగా కామ్రేడ్ జేత్రామ్ కూడా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో సభ్యునిగా చేరి తన శక్తి మేరకు పార్టీలో పని చేస్తూ మండల, జిల్లా,రాష్ట్ర,ఢిల్లీలో నిర్వహించిన రైతాంగ పోరాటాల్లో అనేక ప్రజా పోరాటాలలో పాల్గొంటూ నిజాయితీగా పనిచేశాడు. నిరక్షరాసుడైన పార్టీలోఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తను నమ్ముకున్న రాజకీయాల కోసమే నిలబడ్డ వ్యక్తి జేత్రామ్ అని నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు.కామ్రేడ్ జేత్రామ్ మరణం వారి కుటుంబానికే కాకుండా ఈ ప్రాంత విప్లవోద్యమానికి తీరని లోటుగా భావిస్తున్నాం. కామ్రేడ్ జేత్రామ్ కు వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాం.ఈ సంతాప కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు తోకల వెంకన్న,రామచంద్ర మురళి,తేజావత్ రామచంద్రు,బానోత్ బాలాజీ,తేజావత్ భక్క్య, లాకవత్ బద్రు. సక్రాం.రాముడు సపవట్ భాస్కర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓసి క్లబ్ బహుళ ప్రయోజన నిర్మాణాలకు వినియోగించాలి

**- సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారథి రెడ్డి - రెండవ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు**

**-సంఘీభావం పలికిన రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్, మా అసోసియేషన్**

**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, ఆగష్టు 01:**
ఓసి క్లబ్ ను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని బహుళ ప్రయోజనాలకు వినియోగించాలని సీపీఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారథి రెడ్డి డిమాండ్ చేశారు. ఓసి క్లబ్ ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనీ సిపిఐ ఆధ్వర్యంలో క్లబ్ ముందు జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బి. అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ... ఓసి క్లబ్ ను స్వాధీనం చేసుకొని బహుళ ప్రయోజనాల కోసం వినియోగించాలన్నారు. ఎడ్యుకేషనల్ హబ్, స్పోర్ట్స్ కు సంబంధించిన ఇండోర్ స్టేడియం, కళాక్షేత్రం, ఆడిటోరియం, స్కిన్ డెవలప్మెంట్ సెంటర్ లు విద్యార్థులు, యువకులు, క్రీడాకారుల కోసం ఉపయోగించాలని సూచించారు. ఈ ప్రాంతంలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారి కోసం షాపింగ్ కాంప్లెక్స్ ఇతర నిర్మాణాలు చేపట్టి బహుళ ప్రయోజనాల కోసం ఉపయోగించాలని కోరారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మైస నాగయ్య, మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేందర్ లు మాట్లాడుతూ... మానుకోట పట్టణ ప్రజల సౌకర్యార్థం సిపిఐ అనేక పోరాటాలు నిర్వహిస్తుందని వారికి ఎల్లప్పుడూ తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. పట్టణంలో వివిధ సమస్యల కోసం ఎల్లప్పుడూ సిపిఐ బి. అజయ్ సారథి రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల గురించి



ఉద్యమిస్తుందని అన్నారు. ఓసి క్లబ్ ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బహుళ ప్రయోజనాల కోసం ఉపయోగించాలని సిపిఐ చేస్తున్న పోరాటానికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ నారాయణ, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వరరావు, వెంకన్న, విజయ్ కుమార్, నాగేందర్, రఘుపతి, వెంకటరెడ్డి, సీపీఐ నాయకులు పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, మామిళ్ల సాంబలక్ష్మి, చింతకుంట్ల వెంకన్న, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, మంద శంకర్, జలగం ప్రవీణ్,శఆబోతు అశోక్, అల్లి వేణుగోపాల్ రెడ్డి, ఆలేటి మహేష్, నాంచారి దాసు, మండవ రాజు, శ్రీనివాస్, ఎర్రోజు పద్మ, భీమరాజు వెంకన్న, మోతి విజయ్, దిద్ది నరసయ్య, తోట రమేష్, బోళ్ల భద్రయ్య, గోపి వెంకన్న, బొమ్మెన లాలు, సింగముమా తీగారపు కొమరయ్య, మోతే జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బాల గంగాధర్ తిలక్ 100వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు

**-పెద్దినేని వెంకటేశ్వరరావు**

**బయ్యారం,తోవ్వ,ఆగస్టు 1.**



భారత స్వాతంత్ర్య పోరాట దిగ్గజాలలో ఒకరైన బాల గంగాధర్ తిలక్ 100వ వర్ధంతి సందర్భంగా ఆయనకు మండల కాంగ్రెస్ నాయకులు పెద్దినేని వెంకటేశ్వరరావు నివాళు లర్పించారు.ఆయన తెలివితేటలు, ధైర్యం స్వరాజ్యం అనే ఆలోచన ప్రజలను ప్రేరేపిస్తూనే ఉన్నాయని అన్నారు.బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేయడానికి తిలక్ చేసిన ప్రయత్నాలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.ఆయన తెలివితేటలు,ధైర్యం,న్యాయ భావం,స్వయం పాలన అనే ఆలోచన ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయన్నారు.తిలక్ ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని ఎలా రేకెత్తించారో, స్వరాజ్యం మన జన్మహక్కు, దానిని నేను సాధించి తీరుతాను అనే నినాదాన్ని ఎలా ఇచ్చారో పెద్దినేని వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

# నేడు బయ్యారం మండలానికి రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ రాక

**-మండల రైతులు సమావేశానికి హాజరు కాగలరు.**

**-మండల తాహశీల్దార్ నాగరాజు.**

**బయ్యారం,తోవ్వ,ఆగస్టు 1.**



మండలంలోని రెవెన్యూకు సంబంధించిన సమస్యలపై,ఇతర వ్యవసాయ సాగు, యాంత్రీకరణ సాగు సలహాల సూచనల కొరకు రాష్ట్ర రైతు సంఘం కమిషన్ నాయకులు శనివారం బయ్యారం మండలానికి వస్తున్నట్లు మండల తాహశీల్దార్ నాగరాజు,మండల వ్యవసాయ అధికారి రాంజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో రైతులకు ఉన్న భూమీ సంబంధించిన సమస్యలపై సలహాలు సూచనలు ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ ధరణి కమిటీ సభ్యుడు వ్యవసాయ చట్టాల నిపుణులు,న్యాయవాది ఎమ్.సునీల్, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి మండలంలోని బయ్యారం రైతు వేదికలో శనివారం సాయంత్రం 4 గంటలకు రైతులతో సమావేశానికి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల రైతులు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోగలరని తాహశీల్దార్ కోరారు.

# మహబూబాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**- మహబూబాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్**

**- పలు రైళ్ళ హల్టింగ్ సౌకర్యం కల్పించాలి**

**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, ఆగస్ట్ 01:**



మహబూబాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి, పలు రైళ్లు నిలుపుదల చేయాలని మహబూబాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్ కోరారు. మహబూబాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి సంబంధించి కీలక అంశాలను రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్ శుక్రవారం డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫరీద్ మాట్లాడుతూ. ..ముఖ్యంగా మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో నాలుగో నెంబర్ ప్లాట్‌ఫాం నిర్మాణం తక్షణం చేపట్టాలని డిమాండ్ చేశారు. రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ ప్లాట్‌ఫాం అవసరమని పేర్కొన్నారు. కోర్టు వైపు స్టేషన్ ముఖద్వారాన్ని (ఎంట్రెన్స్) నిర్మించాలని సూచించారు. ఇది న్యాయస్థానం, గవర్నమెంట్ ఆసుపత్రి, బస్టాండ్ వంటి ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు మిక్కిలి ఉపయోగపడుతుందని వివరించారు. వందే భారత్ పీహెచ్/ఆర్వోహెచ్, మెగా ఫ్రైట్ మెయింటెనెన్స్ వర్క్‌షాప్ ను మహబూబాబాద్‌లో ఏర్పాటు చేయాలని కోరారు. ఇది రైల్వే పరంగా మహబూబాబాద్‌ను కీలక కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశం కల్పిస్తుంది. ఇదే సందర్భంలో ప్రధాన రైళ్లకు హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని డీఆర్ఎంను కోరారు. దక్షిణ మధ్య రైల్వే స్టేషన్లో ఎక్కువ ఆదాయం ఇచ్చే రైల్వే స్టేషన్ లలో మహబూబాబాద్ ఒకటి అని గుర్తు చేశారు.
12615/12616 గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్, 20805/20806 ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్,12621/12622 తమిళనాడు ఎక్స్‌ప్రెస్,20833/20834 వందే భారత్ ఎక్స్‌ప్రెస్,20707/20708 వందే భారత్ ఎక్స్‌ప్రెస్, 18519/1 8520 ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్,12739/12740 గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్ వల్ల ప్రాంతీయ ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని మహ్మద్ ఫరిద్ తెలిపారు.అధికారులు సానుకూలంగా స్పందించారని ఆయన వెల్లడించారు.

# బీసీలను మోసగిస్తున్న బిజెపి

**- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగయ్య**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా పనిచేయాలి**



**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, ఆగష్టు 01**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీలను మోసగించే విధంగా ప్రవర్తిస్తున్నదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య విమర్శించారు శుక్రవారం సిపిఎం జిల్లా స్థాయి వర్క్ షాప్ జగన్నాథం భవనంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ వర్క్ షాప్ లో నాగయ్య పాల్గొని ప్రసంగిస్తూ... తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లును వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించకుండా కాలయాపన చేయడం బీసీల పట్ల బిజెపికి ఉన్న చిత్తశుద్ధి తేటతెల్లం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రానికి చెందిన బిజెపి పార్టీకి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రగల్బాలు పలకటం మాని బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల సాధనకై పోరాడుతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం శ్రేణులు జిల్లా వ్యాప్తంగా ప్రజలందరూ ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. వర్క్ షాప్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజన్న, అలవాల వీరయ్య, ఆకుల రాజు, కుంట ఉపేందర్, కందునూరి శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శిలు, శాఖ కార్యదర్శిలు, ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమాల ఏర్పాటు అభినందనీయం

**- మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. మురళీ నాయక్**



**తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, ఆగష్టు 01:**
వయోవృద్ధుల సంక్షేమం కోసం వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో శనిగపురం గ్రామం నందు ఆదర్శ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ వృద్ధాప్య ఆశ్రమం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డా. భూక్యా మురళీ నాయక్ పాల్గొని ప్రసంగించారు. జీవితంలోని చివరి అంకంలో కుటుంబ సభ్యుల నిరాదరణకు గురై వృద్ధాశ్రమంలో చేరే వృద్ధుల ఆలనా పాలనా చూసేందుకు ఆశ్రమాలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. నియోజకవర్గానికి ఒక వృద్ధాశ్రమాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పెద్దవాళ్ళు పసి పిల్లలతో సమానమని, వారి ఆలన పాలన చుస్కోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వాళ్ళు లేకుంటే మనం లేమని అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకుంటే ఇలాంటి ఆశ్రమాల అవసరం మనకి రాదని అన్నారు. ప్రభుత్వం వృద్దులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి : డాక్టర్. జ్యోతి



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, ఆగస్టు 01:**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆదేశాల మేరకు డెంగ్యూ కేసుల మరియు సీజనల్ వ్యాధుల గురించి ఖానాపురం సబ్ సెంటర్ పరిధిలోని మనుబోతుల గడ్డ లోమరియు ధర్మరావుపేటలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి డెంగ్యూ మరియు మలేరియా రాపిడ్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించి సాధారణ జలుబు దగ్గు జ్వరం ఇతర ఆరోగ్య సమస్యలకు మందులు ఇవ్వడం జరిగింది. దోమల నివారణ మందులు సబ్ యూనిట్ ఆఫీసర్ నందా పర్యవేక్షణలో తిమోఫాస్ మురికి నీటి గుంటలు సైడు కాలువలు మీరు నిల్వ ఉన్నచోట స్ప్రే చేయడం జరిగింది Pyrethrim అనే మందు ఇండ్లలో స్ప్రే చేయించడం జరిగింది. ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండరని ప్రతి మంగళ శుక్రవారాల్లోడ్రైడేపాటించాలనినీరు నిలువ ఉండకుండా చూడాలని సాయంత్రం పూట వేపాకు పొగవేసుకోవాలని పాత టైర్లు ,కొబ్బరి చిప్పలు పగిలిన సీసాలుప్లాస్టిక్కప్పులు టీ కప్పులు తొలగించాలని వారానికి ఒకసారి నీటి డబ్బాలు డ్రమ్ముడు శుభ్రపరచాలని కిటికీలు డోర్లకు దోమతెరలు అమర్చుకోవాలని తెలియజేయడం జరిగింది ఇంటి పరిసరాల్లో నీటినిలువలుఉంటే ఆయిల్ బాల్స్ వేయాలనిదోమలు కుట్టకుండా ఉండాలంటే దోమలు పుట్టకుండా చూడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత సబ్ యూనిట్ఆఫీసర్ నంద హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి Anm లు పరోషిని, సునీత,సుజాత హెల్త్ అసిస్టెంటుగొడిశాల భాస్కర్,ఆశాలు దేవేంద్ర, విజయ, పద్మజ పవిత్ర, చిట్టి, సుజాత మరియు కార్యదర్శులు కల్పన ,అనితగ్రామపంచాయతీసిబ్బంది చంద్రయ్య రాజు,ఉస్మాన్, తదితరు లు పాల్గొన్నారు.

# బోజేరువులో తాగునీటి కష్టాలు

**కార్యదర్శి నిర్లక్ష్యంపై గ్రామస్థుల నిరసన**

**తొవ్వ, ప్రతినిధి, చెన్నారావుపేట, ఆగస్టు, 01:**
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని బోజేరువు గ్రామంలో నెలలుగా తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రధాన నీటి పైప్‌లైన్‌లో లీకేజ్ ఉండటంతో గ్రామానికి తాగునీరు అందడం లేదు. అయినప్పటికీ, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు కార్యదర్శి ఈ విషయాన్ని పట్టించుకోకుండా పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసినా, అధికారులు సరైన చర్యలు తీసుకోలేదని చెబుతున్నారు. గ్రామ కార్యదర్శికి ఫోన్ చేసి వివరాలు అడిగినప్పటికీ, ఆయన సరైన సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా మాట్లాడారని గ్రామస్తులు చెబుతున్నారు.గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో గ్రామస్థులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టి, తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రమేష్ యాదవ్,,అశోక్,ఆంగోతి విజయ్,ఇట్టబోయిన దేవన్న,రాధరపు యాకన్న. తదితరులు పాల్గొన్నారు.

# కొండ శ్రీను తల్లి, కొండ ఉప్పమ్మ మృతి

**పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు**



**తొవ్వ, ప్రతినిధి, ఖానాపూర్, ఆగస్టు, 01:**
రాఘంపేట బిఆర్ఎస్ పార్టీ నాయకుడు వార్డు మెంబెర్ కొండా శ్రీను గారి తల్లి కొండా ఉప్పమ్మ 60 నిన్న సాయంత్రం నాలుగు గంటలకు గుండెపోటు తో ఆకస్మిక మరణం చెందారు. వారి భౌతికకాయాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య గారు పరామర్శించి ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ భాష బోయిన ఐలయ్య, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి తక్కలపల్లి బాబురావు,మండల నాయకులు మాచర్ల కొమ్మాలు, దుద్యాల రాజేశ్వర్ రావు, గ్రామపార్టీ అధ్యక్షులు ఏపూరి వెంకన్న,రంగాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు బందారపు శ్రీనివాస్, గోపగాని ప్రభాకర్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పేదోడి కల నెరవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**హర్షం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు.**

**సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం**




**తొవ్వ, ప్రతినిధి, చెన్నారావుపేట, ఆగస్టు, 01:**
చెన్నారావుపేట మండలం ఝల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మహోత్తర కార్యక్రమాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒకటని కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాధవత్ బాలు నాయక్ అన్నారు.... ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారం తో ఝల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినవి ఈరోజు బేస్మెంట్ లెవల్ పూర్తి కాగా మొదటి విడత 100000(లక్ష ) రూపాయలు 11 మంది కి మంజూరు అయినా సందర్బంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్ర పటానికి ఝల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాధవత్ బాలు నాయక్, సొసైటీ డైరెక్టర్ దొంతరబోయిన కొమ్మలు, మాజీ సర్పంచ్ జరుపుల మారి బిక్షం, మాజీ ఉప సర్పంచ్ గంధం బాలరాజు, జరుపుల ప్రవీణ్,మంద శంకర్,బిట్ల శ్రీనివాస్, పింగిలి రజినీకార్ రెడ్డి,బోడ కిషన్, బోడ జుమ్లాల్,బోడ విజేందర్,గాదె కర్ణాకర్, బాలు, స్వామి,వంగపండ్ల రాజు, పిల్లల వీరన్న, మెండె విజేందర్,మహమ్మద్ ఆసిఫ్, ఇండ్ల సునీల్, భూక్యా సంతోష్,దొంతరబోయిన సురేష్,మేర్గు విజేందర్,సముద్రాల బిక్షం,కొర్ర శాంత భద్రు, జరుపుల సురేష్,విజయ్,శ్రీను, యాకుబ్,రాదారపు యాకాబ్రం,సుమన్ మరియు తదితరులు పాల్గొన్నారు..

# పిట్టల శ్రీనివాస్ ఆశయాలు సాధిద్దాం

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :ఆగస్టు 01**
రామన్నపేట మండలంలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసే పోరాటాల్లో పిట్టల శ్రీనివాస్ వన్నెతెగ్గని పాత్ర వహించారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. శుక్రవారం సిపిఎం మాజీ మండల కమిటీ సభ్యుడు పిట్టల శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి స్మారక స్థూపం వద్ద నివాళులర్పించి అనంతరం సుభాష్ సెంటర్లో చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివైఎఫ్ఐ నాయకుడిగా ఎదిగి మండలంలో సిపిఎం చేసే అనేక ప్రజా పోరాటాల్లో ముందుండి నడిచాడని అన్నారు. క్రమశిక్షణ, కార్యదీక్షతో నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు కార్యకర్తగా చివరిదాకా నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశాడన్నారు. టైలర్ వృత్తి చేస్తూ టైలర్ల సమస్యపై అనేక కార్యక్రమాలు నిర్వహించి వ్యవసాయ కార్మికులు,మత్స్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాడన్నారు. పిట్టల శ్రీనివాస్ లేని లోటు ప్రజాతంత్ర్య పోరాటాల్లో కనబడుతుందని తన ఆశయ సాధన కోసం సిపిఎం కార్యకర్తలు కంకణబద్ధులై కదలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు, మత్స్య సొసైటీ అధ్యక్షుడు కందుల హనుమంతు, జిల్లా కమిటీ సభ్యుడు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గాదె నరేందర్,గొరిగే సోములు,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, నాగటి ఉపేందర్,ఎండి రషీద్, తొలుపునూరి శ్రీనివాస్, వేముల సైదులు, మేడి గణేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, నీల అయిలయ్య, పాల్వంచ జగతయ్య, పల్లె సత్యం,పులి బిక్షం, గొరిగే మల్లేష్,మెట్టు శ్రవణ్, శానగొండ రాము,రసాల రమేష్, శానకొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్, కుటుంబ సభ్యులు పిట్టల పద్మ మల్లేశం,దేవసరి శ్వేత రాజు తదితరులు పాల్గొన్నారు.

# దుప్పల్లి లో ఉచిత కంటి వైద్య శిబిరం



**యాదాద్రి జిల్లా :వలిగొండ: తొవ్వ ప్రతినిధి :ఆగస్టు 01**
వలిగొండ మండల పరిధిలోని దుప్పల్లి గ్రామంలో శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ, హైదరాబాద్ (శ్రీ కంచి కామకోటి మెడికల్ ట్రస్ట్), మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కంప్యూటర్ ద్వారా ప్రాథమిక ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించడం నిర్వహించారు.ఈ శిబిరంలో దాదాపు 50 మంది కంటి పరీక్షలు చేసుకున్నారు, అందులో 10 మందికి కంటి ఆపరేషన్లు అవసరం ఉన్నాయని ఆస్పత్రి సిబ్బంది తెలిపారు, ఈ యొక్క కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్ ఉమామహేశ్వర్, శ్రీకళ, శ్రీకాంత్, బాలరాజు, మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ రాజు, గ్రామ పెద్దలు మద్దెల గోపి, మొగిలి కృష్ణ, కట్టెల నరసయ్య, నీల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సుంకిశాల రోడ్డులో ఏర్పడిన గుంతను పూడ్చాలి : సిపిఎం డిమాండ్




**యాదాద్రి జిల్లా :వలిగొండ: తోవ్వ ప్రతినిధి: ఆగస్టు 01**

వలిగొండ మండల కేంద్రంలో సుంకిశాల రోడ్డులో ఏర్పడిన గుంతను పూడ్చాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు శుక్రవారం రోజున మండల కేంద్రంలోని సుంకిశాల రోడ్డులో కమాన్ వద్ద ఏర్పడిన గుంత వల్ల అనేకమంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న పట్టించుకోని అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు నెల రోజులుగా గుంత ఏర్పడి ఆ రోడ్డు మార్గం ద్వారా ప్రయాణం చేసే పట్టణ కేంద్రానికి చెందిన ప్రయాణికులతో పాటు, సుంకిశాల,పులిగిల్ల గ్రామాలకు చెందిన ప్రయాణికులతో పాటు ఇతర గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఈ రోడ్డు మార్గం ద్వారా వలిగొండ నుండి కాటేపల్లి వరకు కొనసాగుతున్న డబుల్ రోడ్డు నిర్మాణం కోసం వెళ్లే అనేక మట్టి కంకర టిప్పర్లతోపాటు సుంకిశాల గ్యాస్ కంపెనీకి చెందిన వాహనాలు నిరంతరం ప్రయాణించడం జరుగుతుందని అధికారులు ఈ రోడ్డు మార్గం ద్వారా రోడ్డు పనులను పర్యవేక్షించేందుకు నిరంతరం ప్రయాణం చేస్తున్న ఏమాత్రం పట్టించుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని వెంటనే ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని డిమాండ్ చేశారు ఈ గుంతలో అనేకమంది ద్విచక్ర ప్రయాణికులు ఇప్పటికే పడిపోయారని ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, ఉద్యమకారుల సంఘం జిల్లా నాయకులు బత్తిని రవీందర్, సిపిఎం పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య, శీలం ఇందిర, వేముల లక్ష్మయ్య,ఆలకుంట్ల నరసింహ,కొమ్ము స్వామి, రేగు ఇస్తారి,మైసొల్ల నరేందర్,చేగురి రాములు,అండాలు,ఈదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు అధిక ధరలకు విక్రయించితే షాప్ సీజ్ చేస్తా

**అన్నం పెట్టే అన్నదాతను మోసగించరాదు, - పలు షాపుల్లో తనిఖీలు నిర్వహించిన ఏవో,**

**మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు,**



**తొవ్వ న్యూస్ ప్రతినిధి కురవి ఆగస్టు 1,**

అన్నం పెట్టే అన్నదాతను మోసగించి ఎరువులు ధరలు ఎక్కువ రేట్లకు అమ్మిన నకిలీ ఎరువులు అమ్మ చూపిన షాపులు సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మండల వ్యవసాయ అధికారి గుంటక నరసరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పలు పెస్టిసైడ్స్ ఫర్టిలైజర్స్ షాపుల్లో తనిఖీలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరువుల నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించడం జరుగుతుందని రైతులకు అధిక ధరలకు యూరియాను అమ్మితే కఠిన చర్యలు తప్పవని షాపును సీజ్ కూడా చేస్తామని తెలిపారు. ఎరువుల వ్యాపారాలు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు పెరువులను అందితే పిడి యాక్ట్ మోదు చేస్తామని అన్నారు. ఈ పర్మిషన్ ద్వారా ఆధార్ కార్డులు వివరాలు నమోదు చేయాలని పెటిలైజర్ షాప్ యజమానులకు సూచించినట్లు ఆయన తెలిపారు. రైతులను తీసుకొచ్చిన ఆధార కార్డు, రైతు పేరు వివరాలను నమోదు చేసుకొని ఎరువులు అమ్మాలని తెలిపారు. ఫెర్టిలైజర్ షాపుల్లో రైతులకు ఇబ్బందులు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 8977 741 771కు ఫోన్ చేసి తెలుపగలరని అన్నారు. షాపు ఎదురుగా ధరల పట్టిక బోర్డును అమర్చాలని తెలిపారు.

# కొమ్మాయిగూడెం గ్రామ సమస్యలు పరిష్కరించాలి: సిపిఎం

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :ఆగస్టు 01**

కొమ్మాయిగూడెం గ్రామంలో తీవ్రంగా నెలకొన్న మంచిరు, కుక్కలు, కోతుల బెడద సమస్య నుండి ప్రజలను కాపాడాలని,వెంటనే అధికారులు చొరవ చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు. శుక్రవారం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల కోసం ఇంటింటి సర్వే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రజల సంఖ్య కనుగుణంగా సరిపడ మంచినీటి బోర్లు లేక ప్రజల తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.కుక్కల సమస్య తీవ్రంగా పేరుకుపోయి పశు వులను మనుషులను గాయాల పాలు చేస్తున్నాయని అన్నారు. ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో ప్రజా పాలన గాడిదప్పిందని గ్రామాల్లో సమస్యలు తీవ్రంగా పేరుకుపోయానని వాపోయారు. కోతులు ఇండ్లలో పెట్టిన ఆహార పదార్థాలను, పండ్ల చెట్లను ధ్వంసం చేస్తున్నాయని వెంటనే సమస్య పరిష్కారం కోసం అధికారులు చొరవ చూపాలని లేనిపక్షంలో



గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శ శానగొండ వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ నాయకులు ఎర్ర కాటమయ్య, పొట్లచెర్వు నాగయ్య, శానగొండ రాము, జల్లెల మల్లేశం, ఆకిటి శ్రీను,మల్లేశం, మచ్చ నరేష్ బాత్క మారయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**కాంగ్రెస్ పార్టీ రాష్టనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**ఆరుట్లలో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత బిల్లులు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత**



**తొవ్వ, ఇబ్రహీంపట్నం ఆగస్టు 1**

కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్టనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు శుక్రవారం రోజున ఆరుట్ల గ్రామంలో బేస్ మెంట్ వరకు నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు మొదటి విడత బిల్లుల పత్రాలను మరియు గ్రామంలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు సన్నబియ్యం తదితర పథకాల ద్వారా పేదలందరూ లబ్ది పొందుతున్నారని అన్నారు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందని నిరుపేదలు దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షకార్యదర్శులు రావుల భాషయ్య దాసరమోని రమేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహ్ బుట్టి కృష్ణ కంబాలపల్లి బుగ్గరాములు మార లక్ష్మణ్ కోరే బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య మార సురేష్ అంతటి రాజుగౌడ్ వెదిరే రమణారెడ్డి పంబాల బుగ్గరాములు మాణిపాటి వెంకటేష్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి తలారి కృష్ణ ఎండి గాలెబ్ భాస్కర్ రైనా పాండాల శ్రీనివాస్ కావలి దర్శన్ చిందం ఐలయ్య ఆర్ల శ్రీకాంత్ రావుల నాగరాజు ఎండి అశ్రఫ్ మంకు ప్రవీణ్ విశ్వనాథ్ చారి సుంకరి దానయ్య మాణిపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికీ న్యాయం : మంత్రి సీతక్క

**తొవ్వ, ఆగస్టు 01:**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని నూతన రేషన్ కార్డ్ పంపిణీ చేసిన మంత్రి సీతక్క అనంతరం మాట్లాడుతూ 2013 లోని ఆహార భద్రత చట్టం ప్రకారం పేద ప్రజలకు అందరికీ రేషన్ కార్డు అందించాలని సదుద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.కొత్తగూడ మండల వ్యాప్తంగా సుమారుగా 649 నూతన రేషన్ కార్డులు అదేవిధంగా 1267 రేషన్ కార్డులను పేర్లు సవరించడం జరిగిందని అన్నారు.స్థానిక సబ్ సెంటర్,మోకాళ్లపల్లి అంగన్వాడీ కేంద్రం ను ఐటీడీఏ పి



ఓ చిత్ర మిశ్రా, సిడిపిఓ నీలోఫర్ ఆద్మీ తో ప్రారంభించారు.ఏజెన్సీ ప్రాంతంలోని నూతనంగా నిర్మించిన బ్రిడ్జి ప్రారంభించడం జరిగింది.ప్రజల సౌకర్యార్థం దృష్టిలో ఉంచుకొని వేగంగా పూర్తిచేసి అందించిన కర్ర జనార్దన్ రెడ్డి ని అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమం అధికారులు,రూరల్ డైరెక్టర్ చల్ల నారాయణ రెడ్డి,మండల అధ్యక్షులు సారయ్య, బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి,మాజీ ఎంపీపీ విజయ రూప్ సింగ్,మాజీ జడ్పిటిసి పుష్పలత మాజీ సర్పంచ్ రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**కాంగ్రెస్ పార్టీ రాష్టనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**ఆరుట్లలో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత బిల్లులు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత**



**తొవ్వ, ఇబ్రహీంపట్నం ఆగస్టు 1**

కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్టనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు శుక్రవారం రోజున ఆరుట్ల గ్రామంలో బేస్ మెంట్ వరకు నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు మొదటి విడత బిల్లుల పత్రాలను మరియు గ్రామంలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు సన్నబియ్యం తదితర పథకాల ద్వారా పేదలందరూ లబ్ది పొందుతున్నారని అన్నారు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందని నిరుపేదలు దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షకార్యదర్శులు రావుల భాషయ్య దాసరమోని రమేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహ్ బుట్టి కృష్ణ కంబాలపల్లి బుగ్గరాములు మార లక్ష్మణ్ కోరే బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య మార సురేష్ అంతటి రాజుగౌడ్ వెదిరే రమణారెడ్డి పంబాల బుగ్గరాములు మాణిపాటి వెంకటేష్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి తలారి కృష్ణ ఎండి గాలెబ్ భాస్కర్ రైనా పాండాల శ్రీనివాస్ కావలి దర్శన్ చిందం ఐలయ్య ఆర్ల శ్రీకాంత్ రావుల నాగరాజు ఎండి అశ్రఫ్ మంకు ప్రవీణ్ విశ్వనాథ్ చారి సుంకరి దానయ్య మాణిపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర నేత పోరిక సాయి శంకర్ పుట్టినరోజు వేడుకలు

**జగన్నాథం ట్రస్టు చైర్మన్ పెరుమాండ్ల జగన్ గౌడ్**

**రోగులకు పండ్లు పంపిణీ చేసిన యువజన కాంగ్రెస్ నేతలు**



**తొవ్వ, నెల్లికుదురు, ఆగస్టు 01**

యువజన కాంగ్రెస్ రాష్ట్ర నేత, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ తనయుడు పోరిక సాయి శంకర్ పుట్టినరోజు పేద ప్రజలకు పండుగ రోజు అని జగన్నాథం ట్రస్ట్ చైర్మన్ యువజన కాంగ్రెస్ నేత పెరుమాండ్ల జగన్ గౌడ్ అన్నారు. శుక్రవారం జగన్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించ దంతోపాటు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న నేత సాయి శంకర్ అని కొనియాడారు. త్వరలోనే నియోజకవర్గంలో యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా పలు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేయనున్నట్లు తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల్లో యువతకు అత్యధిక సీట్లు కేటాయించే విధంగా అధిష్టానానికి అర్హులైన యువకుల జాబితాను అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యురాలు శారద, యువజన నాయకులు వరి పల్లి రాజశేఖర్, దర్శనంప్రశాంత్, గుగులోతు దేవేందర్, ఎస్ కే ఆసిఫ్ ఖాన్, మహేష్, గుగులోతు శ్రీను నాయక్ తదితరులున్నారు.

## భారస పార్టీలో చేరిన బేడా బుడగ జంగం సభ్యులు



తొవ్వ ,ప్రతినిధి ,ఆగష్టు 01: ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో హయత్ నగర్ శ్రీ మహాగాయత్రీ నగర్ నందు ముద్దం పరమేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బేడా బుడగ జంగం సభ్యులు దాదాపు 80 మంది భారస పార్టీలో చేరిక కావడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు.రాబోయే రోజుల్లో భారస పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుంది అని అన్నారు.పార్టీలో చేరిక అయిన వారిలో ముఖ్యంగాతూర్పాటి చిన్నకోటయ్య ,శ్రీనివాసులు ,కోటయ్య ,వెంకటేష్, యాదగిరి,సత్యనారాయణ,రామస్వామి మరియు మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,మల్లీశ్వరి,భాస్కర్ సాగర్,గుడాల మల్లేష్ ముదిరాజ్ తదితర నాయకులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు

# దోషిగా ప్రజ్వల్ రేవణ్ణ



**తొవ్వ ప్రతినిధి ఆగస్టు 01**
కర్ణాటకకు చెందిన జేడీఎస్ నేత, మాజీ ఎంపీ మాజీ ప్రధాని దేవెగౌడ మనువడు ప్రజ్వల్ రేవణ్ణ అత్యాచారం కేసులో దోషిగా నిర్ధారణ అయింది. ఈ మేరకు కర్ణాటక కోర్టు తీర్పు వెలువరించింది. 2021లో తన గన్నికాడ ఫామ్ హౌస్ లో పనిచేస్తున్న ఓ మహిళపై అత్యాచారం చేశారనే ఆరోపణలు రుజువయ్యాయి. జూలై 18న ఈ కేసు విచారణ పూర్తి చేసిన బెంగళూరులోని ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఇవాళ కీలక తీర్పును ప్రకటిం చింది. అయితే రేపు శిక్షను ఖరారు చేయనుంది. ఈ కోర్టు వెలువరించిన తీర్పు వినగానే కోర్టు హాల్ లోనే ప్రజ్వల్ కంటతడి పెడ్డుకున్నారు. తనపై ప్రజ్వల్ అత్యాచారా నికి పాల్పడటంతో పాటు ఆ దారుణాన్ని రికార్డు చేసి బెదిరింపులకు పాల్పడ్డారంటూ ఓ మహిళ కర్ణాటక సైబర్ పోలీసులను 2024లో ఆశ్రయించింది. 2021లో ఆయన ఫామ్ హౌస్ లో ప్రజ్వల్ తనపై రెండుసార్లు అత్యాచారం చేశారని బాధితురాలు ఆరోపించింది. తన తల్లి ఫోను కాల్ చేసి వీడియో కాల్లో మాట్లాడాలని నన్ను బలవతం చేసే వాడని నా దుస్తులు విప్పాలని అడిగేవాడు.లైంగికదాడి కేసులో నేరం రుజువు కర్ణాటక కోర్టు కీలక తీర్పు మాజీ ఎంపీకి రేపు శిక్ష ఖరారయ్యే చాన్స్ అందుకు నిరాకరిస్తే మా అమ్మకు హాని తల పెడతానని బెదిరించే వాడని ఆమె దర్యాప్తుధికారుల కు వాంగ్మూలం ఇచ్చింది. ఈ కేసులో దర్యాప్తు ప్రారంబభించిన తర్వాత బయటి ప్రపంచానికి ప్రజ్వల్ దారుణాలు వెలుగు చూశాయి. పహసన్ లోని ఫామ్ హౌస్ లో ఓ పెన్ డ్రైవ్ ను పోలీసులు స్వాధీనం చేసుకోగా అందులో 2,900 పోర్న్ వీడియోలు ఉన్నాయి. అవి ప్రజ్వల్ వివిధ మహిళలతో అఘాయిత్యానికి పాల్పడుతూ రహస్యంగా తీసిన వీడియో లుగా సిట్ గుర్తించింది.

# ఎస్సీ వర్గీకరణ పై మాలలంతా ఐక్యంగా ఉద్యమించాలి

## మాల మహానాడు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్



**తొవ్వ, నెల్లికుదురు, ఆగస్టు 01**
కేంద్ర ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలంతా ఐక్యంగా ఉద్యమించాలని జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ మాలలకు పిలుపునిచ్చారు. శుక్రవారం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మాల మహానాడు మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కార్యదర్శి దాసరి యాకయ్య, అద్దంకి యువ సైన్యం మండల అధ్యక్షులు బాణాల సంజీవ లతో కలిసి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు సామాజిక విద్రోహ దినంగా , మాలలంతా పాటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై పునరాలోచించి సుప్రీంకోర్టు తీర్పును వెనక్కి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సేవాదళ్ మండల అధ్యక్షులు బొడ్డు రమేష్, మండల ఉపాధ్యక్షులు మయ్య రాంబాబు నాయకులు పత్తి దర్గయ్య, మయ్య వెంకన్న, మల్లెపల్లి వెంకన్న, బాలు, మధు బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# సుప్రీం తీర్పుతో కేసీఆర్ వరుస భేటీలు

## రెండో రోజు ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్యనేతలతో సమావేశం తాజా రాజకీయ పరిణామాలపై చర్చ

**తొవ్వ ,ప్రతినిధి ,ఆగష్టు 01:**
బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వరుసగా రెండో రోజు పార్టీ కీలక నేతలతో సమావేశం అయ్యారు. ఎర్రవల్లి ఫామ్రాస్ ఇవాళ కేటీఆర్, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, ప్రశాంత్రెడ్డి తదితర నేతలతో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ప్రభు త్వానికి నివేదిక అందజేయడం, పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు స్పీకర్కు 3 నెలల గడువు విధిస్తూ తీర్పు వెలువరించడం, బీసీ రిజర్వేషన్ల విషయంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాదాన్యత ఏర్పడింది. ముఖ్యంగా బీఆర్ఎస్ విషయంలో కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని దీటుగా స్పందించే



విషయంలో కార్యాచరణపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే కరీంనగర్లో బీఆర్ఎస్ నిర్వహించ తలపెట్టిన బీసీ సభపై కూడా డిస్కస్ చేస్తున్నట్టు సమాచారం. అయితే వరుసగా రెండో రోజు పార్టీ నేతలతో కేసీఆర్ సమావేశం కావడం ఆసక్తిగా మారింది. కాగా ఎర్రవల్లిలో కేసీఆర్తో భేటీ అనంతరం హరీశ్ రావు తెలంగాణ భవన్ చేరు కోనున్నారు. అక్కడ బనకచర్ల విషయంలో ఏపీ మంత్రి నారా లోకేశ్ చేసిన వ్యాఖ్యలపై మీడియాతో మాట్లాడనున్నారు.

# పాఠశాల సమస్యలపై గిరిజన సంఘం అందోళన

## రక్షణ గోడ లేక అసాంఘిక పనులు




సింగరేణి: కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమస్యలపై శుక్రవారం తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాల ఎదుట అందోళన చేశారు. పాఠశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌నాయక్ మాట్లాడుతూ బాజుమల్లాయిగూడెం పాఠశాలకు రక్షణ గోడ లేకపోవటంతో పాఠశాల అవరణం అసాంఘిక శక్తులకు అడ్డగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో టీవీ వంటి ఖరీదైన వస్తువులు మాయమవుతున్నాయన్నారు. విద్యుత్ సౌకర్యం లేక రాత్రుళ్లు చీకటి రాజ్యం ఏలుతుందన్నారు. నాల్గు దశాబ్దాల చరిత్ర ఉన్న ఈ పాఠశాల తరగతి గదులు శిధిలావస్థలు ఉన్నాయని వాటిని పునర్నీనం చేయాలని డిమాండ్ చేశారు. ఏజన్సీలో విద్య, వైద్యం పట్ల పాలకులు చూపుతున్న వివక్షతను ఈ పాఠశాలే నిదర్శమన్నారు. తక్షణమే పాఠశాలకు రక్షణ గోడ నిర్మించాలని, తరగతి గదుల నిర్మాణం చేయాలని, సెక్యూర్టీ గార్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల సమస్యలపై కలెక్టర్, డీఈవో కార్యాలయం వద్ద ధర్నాకు దిగనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం సోషల్ మీడియ కన్వీనర్ దారావత్ వినోద్‌కుమార్, డీవైఎఫ్ఐ నాయకులు ధారావత్ రవికుమార్, భూక్య మల్సూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా

# ఎండి అప్సర్ ఎన్నిక

## వరుసగా మూడోసారి విజయం




**కొత్తగూడ ఆగస్టు 1 తొవ్వ:**
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో శ్రీ ముసలమ్మా ఆటో యూనియన్ ఎన్నికలు నిర్వహించారు.అధ్యక్షులు ఎండి అప్సర్ ను వరుసగా మూడో సారి ఎన్నుకున్నారు.గతంలో రెండు పర్యాయాలు ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఈసారి బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ నిర్వహించారు.బ్యాలెట్ పద్ధతిలో సైతం విజయం సాధించడం జరిగింది.ఉపాధ్యక్షులు రెడ్యా,కార్యదర్శి రవికుమార్, కోశాధికారి నక్క నరేష్, గౌరవ అధ్యక్షులు పాకాల స్వామి లను ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం యూనియన్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జి మీరా మోహినుద్దీన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సిరిగిరెడ్డి మల్లారెడ్డి

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :ఆగస్టు 01**



తెలంగాణ హైకోర్టు జడ్జ్ గా ప్రమాణస్వీకారం చేసిన గౌస్ మీరా మొహినుద్దీన్ ని శుక్రవారం రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా వారి చాంబర్లో కలిసి పూల బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శివ పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, డ్రగ్స్ పై అవగాహన సదస్సు



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: ఆగస్టు 01**
రాచకొండ సిపి ఆదేశానుసారం శుక్రవారం రోజు సాయంత్రం సమయంలో బోగారం గ్రామంలో ప్రజలకు సైబర్ నేరలగురించి, లోన్ యాప్ గురించి, బెట్టింగ్ యాప్ గురించి,ఓటిపి ఫ్రాడ్ నేరాలు మరియు డ్రగ్స్ గురించి, గంజాయి,పేకాట లాంటి వ్యాసనాలపై అవగాహన కల్పించారు .ప్రజలు మరియు యువత వీటి బారిన పడి కష్టపడి సంపాదించిన డబ్బులను పోగొట్టుకుంటున్నారని,యువత చెడి పోతున్నారని వీటి జోలికి పోకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పైన తెలిపిన నేరాలకు ఎవరైనా పాల్పడినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తిసుకోనబడునని సూచించారు. ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ ఎసిపి పి.మదుసూదన్ రెడ్డి, రామన్నపేట సిఐ ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్ఐ డి.నాగరాజు మరియు సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# 23 ఏళ్ల సుదీర్ఘ సేవలు అందించిన హెూంగార్డు దాసరి లింగయ్యకు ఘనంగా వీడ్కోలు పలికిన కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్** :కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని హుజురాబాద్ పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహించిన హెూంగార్డు దాసరి లింగయ్య శుక్రవారం పదవీ విరమణ పొందారు. పోలీసు శాఖకు 23 సంవత్సరాల పాటు నిస్వార్థ సేవలు అందించిన దాసరి లింగయ్యకు కరీంనగర్ పోలీసు కమిషనర్ శ్రీ గౌష్ ఆలం ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ హెూంగార్డు దాసరి లింగయ్యకు పూలమాల వేసి, శాలువాతో సత్కరించారు. ఆయన చేసిన సేవలను కొనియాడుతూ, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. లింగయ్య గారికి దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (హెూంగార్డ్స్) శ్రీ మోడెం సురేష్, హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

తొవ్వ
స్వాగతం
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి
TGTEL/25/A0977




2-8-2025 SUTURDAY, EDITOR: MUKESH VEERANTI WWW. THOVVA E PAPER

# స్టేషన్ ఘనపూర్ ఉపఎన్నికల జోష్

**ఉపఎన్నికలకు సిద్ధం అంటున్న**
**బి ఆర్ ఎస్ ....**
**కడియం నమ్మకద్రోహానికి**
**బదులుతీర్చుకుంటాం అంటున్న నేతలు**





**తొవ్వ ,ప్రతినిధి ఆగస్ట్ 01:**
తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత అంశం (౧వశ్రీఖఅస్త్రుఖఱు దీ=ూ మీూూ ణవటవవ్శీఱశీఅ ఝుం)పై సుప్రీంకోర్టు తీర్పుపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సంబరాలు నెలకొన్నాయి . సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఇచ్చిన ఈ తీర్పుతో ఉపఎన్నికలు జరగనున్న నియోజకవర్గాల్లో బి ఆర్ ఎస్ జోష్ మొదలైంది ఇంకా స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి వున్నా న్యాయ పెద్దలు ఎన్నికలు వెళితేనే రాజ్యాంగ పరిరక్షణ సాధ్యమవుతుందని సలహాలు ఇస్తున్నారు .

**స్టేషన్ ఘనపూర్ లో జోష్**
ఇక బి ఆర్ ఎస్ పార్టీ లో గెలిచి కాంగ్రెస్ కండువకప్పుకోవడమే కాకుండా తన కూతురు వరంగల్ ఎంపీ కోసం బి ఆర్ ఎస్ పార్టీ ఇచ్చిన బి ఫామ్ ను వెనక్కు ఇచ్చి కాంగ్రెస్ నుంచి పోటీ చేయించ్చి బి ఆర్ ఎస్ పార్టీ కి అధినేతకు అవమానపరిచిన మాజీ మంత్రి కడియం శ్రీ హరి కి వచ్చే బై ఎన్నికలో గట్టి బుద్ధిచెప్పాలని బి ఆర్ ఎస్ పార్టీ ఎదురుచూస్తున్నట్టు సమాచారం కోర్ట్ తీర్పు వచ్చి ఒక రోజు కాకముందే నియోజకవర్గాల్లో ఉప ఎన్నికల సందడి కనిపిస్తుంది స్థానిక ఎన్నికలు రాబోతున్న ఈతరుణంలో ఉప ఎన్నికలు మరింత జోష్ పెంచుతున్నాయి , కడియం ఇప్పటికే ఈ అంశం పై ముఖ్యమంత్రిని కలిసి ఓ నిర్ణయం తీసుకోవాలని పనిలో పనిగా మీనాక్షి నటరాజన్ పాదయాత్ర ఉమ్మడి జిల్లాలోని వర్ధన్నపేట లో ఉన్నందున దాని మార్పు చేసి తన నియోజకవర్గంలోకి మళ్లించాలని యోచనలో ఉన్నట్టు సమాచాచారం ఏది ఏమైనా వచ్చే ఉప ఎన్నికలు తెలంగాణ ప్రజల్లో మరో ఎన్నికల యుద్ధం తప్పనిస్థితి కనిపిస్తుంది

# సిగ్గు లజ్జ ఉంటే 10 మంది శాసన సభ్యులు రాజీనామా చేయాలి ...

**ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు**




**తొవ్వ ,ప్రతినిధి ,ఆగస్ట్ 01:**
సిగ్గు లజ్జ వుంటే బి ఆర్ ఎస్ లో గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లిన ఎమ్మెల్యే లు తక్షణమీ రాజీనామా చేయాలనీ బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు అన్నారు శుక్రవారం అయన మీడియాతో మాట్లాడుతూ ఒక పార్టీలో గెలిచి వేరే పార్టీలోకి వెళ్ళడాని అవకాశవాద రాజకీయం అంటరాని సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా వెంటనే రాజీనామా చేయాలనీ అప్పుడు గాని జరిగే ఎన్నికలో ఎవరికీ ప్రజల అండ ఉందొ తెలుస్తుందని అన్నారు స్పీకర్ వెంటనే 10 మంది ఎమ్మెల్యే ల సభ్యత్వం రద్దుచేయాలని అన్నారు

# రైతులను ఇబ్బంది పెట్టొద్దు

## సీజనల్ వ్యాధుల ముందస్తు నివారణ చర్యలు చేపట్టండి


**పెంబర్తి జిపి ఆవరణలో ఉన్న సబ్ సెంటర్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



తొవ్వ ,ప్రతినిధి ,ఆగష్టు 02: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , గ్రామాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు జరుగకుండా చూసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు . శుక్రవారం పెంబర్తి జిపి ఆవరణలో ఉన్న సబ్ సెంటర్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ఈ సందర్భంగా కలెక్టర్ ఓపి,సిబ్బంది రిజిస్టర్ ని మందుల నిలువలని పరిశీలించారు టిబి ముక్త్ భారత్ అభియాన్ కింద ఉన్న లక్ష్యం ఎంత ఇప్పటివరకు ఎంతమంది స్క్రీనింగ్ చేశారు.. ఎంతమందికి ఎక్స్రే రే లు చేశారు అని మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు రోజు ఎంతమంది ఓపి నమోదు అవుతుంది,ఇప్పటివరకు మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్య లాంటి కేసులను ఏమైనా గుర్తించారా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారుఅనంతరం జనగాం పట్టణంలోని హాకా ఫార్మర్ సర్వీస్ సెంటర్, అగ్రోస్ రైతు సేవ కేంద్రం ఫర్టిలైజర్ షాపులను కలెక్టర్ తనిఖీ చేసి స్టాకు వివరాలను ఇప్పటివరకు జరిగిన అమ్మకాల వివరాలను షాప్ యజమాని అడిగి తెలుసుకున్నారు రైతులకు ఉన్న ఎకరాలను బట్టి యూరియా అమ్మాలని.. అనవసరంగా ఎక్కువ మొత్తంలో యూరియాను అమ్మకూడదన్నారు అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవని..రైతులను ఇబ్బంది పెట్టొద్దని,ఏ రోజు ఎంతమంది రైతులకు అమ్ముతున్నారో స్పష్టంగా వివరాలను నమోదు చేయాలన్నారు జనగామ పట్టణ సుందరీకరణ లో భాగంగా హైదరాబాద్ రోడ్డు వైపు జరుగుతున్న పలు అభివృద్ధి పనులను,అలాగే రెండో వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి.. లబ్ధిదారులతో ఇసుక, మొరం తదితర అంశాలలో ఏమైన ఇబ్బంది ఎదురవుతుందా అని అడిగి తెలుసుకున్నారు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకుంటే ఖాతాల్లోకి నగదు జమ అవుతుందన్నారు

## బై ఎలక్షన్ నిర్ణయించేది కేటీఆర్ , భారస కాదు

**ఎన్నికలు వచ్చిన సిద్ధమే ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ...**



**తొవ్వ ,హనంకొండ ,ఆగస్ట్ 01:** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టు తీర్పును కాంగ్రెస్ పార్టీ, వ్యక్తిగతంగా నేను స్వాగతిస్తున్నానని జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ఎ మ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. హనుమకొండలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానన్నారు. ఉప ఎన్నిక అవసరమా లేదా అని నిర్ణయించేది భారాస, కేటీఆర్ కాదని, స్పీకర్ నిర్ణయం తర్వాత ఉపఎన్నికలు అవసరం అనుకుంటే అప్పుడు భారతీయ ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందన్నారు. పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్ లేదన్నారు. భారాస అధికారంలో ఉన్న పది సంవత్సరాల్లో ఇతర పార్టీల్లో గెలిచిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, ఎంపీలను విలీనంచేసుకున్నారని, ఇతర పార్టీల్లో గెలిచిన ఎమ్మెల్యేలను మంత్రివర్గం లోకి తీసుకున్న చరిత్ర ఆ పార్టీదన్నారు. రాజ్యాంగాన్ని, ఫిరాయింపు చట్టాన్ని కాలరాసింది భారాసేనని వ్యాఖ్యానించారు.ఎన్నికలే అనివార్యమైతే ఖచ్చితంగా పోటీచేసి గెలిచి తీరుతా

# పల్లె పాట కు పట్టం...

## కాసర్ల రాసిన పాట జాతీయ పురస్కారం

**మురిసిన ఓరుగల్లు**






**తొవ్వ, ప్రతినిధి ఆగస్ట్ 02:**
ఊరూ పల్లెటూరు.. దీని తీరే అమ్మ తీరు కొంగులోనా దాసి పెట్టి.. కొడుకుకిచ్చే ప్రేమ వేరు ఊరూ పల్లెటూరు.. దీని తీరే కన్న కూతురు కండ్ల ముందే.. ఎదుగుతున్నా సంబరాల పంట పైరుఅంటూ బలగం సినిమాలో వరంగల్ నగర వాసి కాసర్ల రాసిన పల్లెపదాల పాటకు జాతీయ పురస్కారం లభించి పల్లె పాట కు పట్టం కట్టారు. ఇక్కడి బిడ్డ చంద్ర బోస్ రెండేళ్ల కిందట నాటు నాటు పాటతో ఆస్కార్ అందుకుంటే ఇప్పుడు శ్యామ్ జాతీయ పురస్కారం సాధించి ఓరుగల్లు సాహిత్యపూదోట పరిమళాలను నాలు దిశలా పంచారు ... ఊరూ పల్లెటూరు అనే గ్రామీణ వాతావరణం తొ మనసును దోచిన పల్లె గీతం.. గ్రామీణ జీవనశైలిని సంబరంగా చూపించారు గ్రామల్లో వుండే బంధాలు ఆత్మీయతలు అనుబంధాలను కండ్ల ముందుకి తీసుకువచ్చింది బలగం సినిమా చూసిన చాలా మంది గ్రామీణ బంధాలను మళ్ళీ పెనవిసుకొని ఇంటి లో పండుగలు చేసుకొని గ్రామాల్లోని ప్రజలను బంధువులను పిలుచుకొని మళ్ళీ ఒకటేయ్యేలా చేసింది ఈ పాట..ఈ పాట రాసిన శ్యామ్ కు అరుదైన గౌరవం దక్కింది. ‘అల.. వైకుంఠపురములో’లో ‘రాములో రాముల’ పాట యువతను ఉర్రూత లూగించింది. ఒక్క తెలంగాణ యాసలోనే కాకుండా చిత్తూరు, శ్రీకాకుళం, గోదావరి జిల్లాల యాసలో కూడా అనేక పాటలు రాశారు. ఇప్పటి వరకు 60 సినిమాల్లో 150 పాటలు రాశారు. ప్రైవేటు పాటలు వేలల్లోనే ఉంటాయి. హనుమకొండ జిల్లా బ్రాహ్మణ వాడలో నివాసం ఉండే శ్యామ్ చిన్నతనం నుంచే తెలుగు సాహిత్యంపై మక్కువ ఉండేది. తండ్రి మధుసూదనరావు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ రంగస్థల నటుడిగా గుర్తింపు పొందారు. తండ్రితో పలు కార్యక్ర మాలకు వెళ్తూ 1984లో బాలల దినోత్సవం సందర్భంగా ‘మంత్రాల మల్లిగాడు’ అనే ‘ఏకపాత్రాభినయంచేశారు. ప్రతిభను ప్రముఖ జానపద గుర్తించిన కళాకారుడు వరంగల్ శంకర్.. శ్యామ్ ను తన బృందంలోతీసుకున్నారు. అప్పటి నుంచి శంకర్ కోసం శ్యామ్ అనేక జానపదగేయాలను రాసేవారు. మహాత్మా (2009) సినిమాలో ‘నీలగిరి గాజుల ఓ నీలవేణి’తో సినీ పరిశ్రమకు పరిచయం అయ్యారు. తర్వాత చంటిగాడు, బస్టాప్ సినిమాలకు పాటలు రాశారు.




**జవాబుదారీతనం ఎక్కడ**
**ఆర్ టి ఐ చట్టం కి తూట్లు .....**
**పట్టించుకోని యంత్రాంగం....**